
చేపూరులో జగనన్న ఆరోగ్య కిట్లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు


గొరంపేటలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ పర్వత రాజబాబు


రౌతులపూడిలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ గొల్లు చినదివాణం


తునిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సుధారాణి

పేదలకు వరం ఆరోగ్య సురక్ష

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- పలు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

కిర్లంపూడి/గండేపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఓ వరమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి, గండేపల్లి మండలం సూరంపాలెంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. వైద్య పరీక్షలకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. శిబిరాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీర్ఘకాల ఆరోగ్య సమస్యలు ఉంటే స్వయంగా డాక్టర్లే ఆరోగ్యశ్రీ ద్వారా పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లు, రోగులకు మందుల కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఉపసర్పంచ్ పంతం సీతారామ నెహ్రూ, జ్యోతుల గోవిందురాజులు, పెట్లు శ్రీనివాస్, బిరిసి రాజేష్, ఇనకోటి గంగాధర్, పంతం దాసు, మొల్లేటి గంగాధర్, దోమాల గంగాధర్, యర్రంశెట్టి మీకా, పెంటకోట నాగబాబు, జనపరెడ్డి బాబు, గొరకపూడి గోపీ, శెట్టి సోమరాజు పలువురు ఉన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

జగ్గంపేట: ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని మన్యవారిపాలెంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గర్భిణులకు పోషకాహార కిట్లు, రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. పేదలు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇళ్ల అప్పారావు కాపు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, మండల సచివాలయాల కన్వీనర్ బందారు రాజా, గ్రామ సర్పంచ్ వీర్రాజు పాల్గొన్నారు.


మన్యవారిపాలెంలో రోగులకు సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చంటిబాబు

ప్రజల ఆరోగ్యానికి భరోసా

ప్రత్తిపాడు రూరల్: ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పెద్దిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యులు ఆర్.పవన్‌కుమార్, సత్యసాగర్, శివకృష్ణ, జ్యోతిర్మయి గ్రామంలోని 460 మందికి వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఎమ్మెల్యే పూర్ణచంద్ర ప్రసాద్ మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామాల్లో పేదలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, సొసైటీ చైర్మన్ గొప్పన గంగారావు, రామిశెట్టి బులిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం..

తుని: ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అన్నారు. పట్టణంలోని 14, 15 వార్డులకు సంబంధించి బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందుల కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, కమిషనర్ ప్రసాదరాజు, కౌన్సిలర్ కనిగిరి వెంకటరమణ పాల్గొన్నారు.


ఒమ్మంగిలో సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

ప్రజలకు చేరువగా నాణ్యమైన వైద్యం

శంఖవరం: ప్రజలకు చేరువగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. మండలంలోని గొరంపేట సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు మందులు, అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను, జేసీఎస్ అధ్యక్షుడు బుర్ర లచ్చబాబు, ఎంపీటీసీ నందా లోవతల్లి, వైద్యులు శెట్టిబత్తుల రాజీవ్, సందీప్, సౌమ్యశ్రీ, పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

రౌతులపూడి: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం అన్నారు. మండల కేంద్రమైన రౌతులపూడి సచివాలయం వద్ద బుధవారం ఎంపీడీఓ ఎం.గోవిందు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు గ్రామంలోని 322 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం జీజీహెచ్‌కు తరలించారు. కంటి వెలుగులో భాగంగా 130 మందికి కంటి పరీక్షలు చేసి 115 మందికి ఉచితంగా కళ్ల జోళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.రాజ్యలక్ష్మి, ప్రత్తిపాడు ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, సర్పంచ్ కటారి అర్జునమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, పార్టీ నాయకుడు రామకుర్తి బాబ్జి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కైసర్ల సత్యనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట

కోటనందూరు: పేదల ఆరోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు అన్నారు. మండలంలోని భీమవరపుకోటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్ జిగటాల వీరబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు మందుల కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎబీ చైర్మన్ లంక ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, కో ఆప్షన్ సభ్యుడు జిగటాల కోటసత్తిబాబు, ఎంపీటీసీ కొత్తపల్లి మాణిక్యలరావు తదితరులు పాల్గొన్నారు.

తుని రూరల్: రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అన్నారు. మండలంలోని చేపూరులో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. తేటగుంట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.అన్వేషి పర్యవేక్షణలో వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. అనంతరం రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు, పండ్లను ఎంపీపీ అందజేశారు. వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ, ఎంపీడీఓ పి.రవికుమార్, గొర్లి విష్ణు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


గెద్దనాపల్లిలో రోగులకు మందుల కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరంలో..

గోకవరం: స్థానిక సచివాలయం-3 వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు, సర్పంచ్ కొమరం శ్రావణి ప్రారంభించారు. డాక్టర్లు గ్రామంలోని సుమారు 300 మందికి వైద్య సేవలందించారు. పరీక్షలు చేయించుకున్న రోగులకు నాయకులు మందుల కిట్లు పంపిణీ చేశారు. కో ఆప్షన్ సభ్యురాలు షేక్ మీరాబీ, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, నాయకులు నరాల శెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

సురక్షతో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు

తొండంగి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువయ్యాయని వైస్ ఎంపీపీ నాగం గంగబాబు అన్నారు. ఎ.కొత్తపల్లిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఏవీ నగరం పీహెచ్‌సీ వైద్యులు రవికుమార్, భారతి రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ పసుపులేటి సతీష్, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు కొయ్యా మురళి, అంగుళూరి సుశీల, దడాల విజయ్, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్టీసీ స్థలాల లీజుకు టెండర్లు

తుని: జిల్లా పరిధిలోని ఆర్టీసీ ఖాళీ స్థలాలను 15 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు తుని డిపో మేనేజర్ కిరణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాకినాడ పాత బస్టాండ్‌లో 4017, పెద్దాపురం పాత బస్టాండ్ 9520, 9844, 5654, కొత్త బస్టాండ్ 206, పిఠాపురం బస్టాండ్ 1700, ఏలేశ్వరం 175, తుని బస్టాండ్ ఉత్తరం వైపు 13,939, దక్షిణం వైపు 4937 చదరపు గజాల స్థలాలకు టెండర్ల ఆహ్వానిస్తున్నట్టు వివరించారు. టెండర్ల ప్రక్రియపై ఈ నెల 20న రాజమహేంద్రవరం ప్రజారవాణాధికారి కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

తూర్పులక్ష్మీపురంలో 'పశువిజ్ఞాన బడి'

ఏలేశ్వరం: పాడి సంపదపై రైతులు దృష్టి సారించాలని పశుసంవర్ధకశాఖ ఏడీ సీహెచ్‌బీ యోగీశ్వర్ సూచించారు. మండలంలోని తూర్పులక్ష్మీపురంలో బుధవారం ఎంపీటీసీ సభ్యుడు యజనగిరి శివప్రసాద్ అధ్యక్షతన పశువిజ్ఞానబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. పశువుల కొనుగోలుకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యుడు కృష్ణ, సిబ్బంది ఝాన్సీరాణి, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన


లింగంపర్తి జగనన్న కాలనీలో శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ రాజ్యలక్ష్మీదేవి

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తి జగనన్న కాలనీ-1లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మీదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చిక్కాల లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా పార్థసారథి, యార్లగడ్డ రాజాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా స్వాధీనం

తుని: అనుమతులు లేకుండా ఓ ఇంట్లో నిల్వ చేసిన బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్టు తుని పట్టణ సీఐ. ఎం.గీత రామకృష్ణ బుధవారం తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి ఆదేశాల మేరకు స్థానిక రెల్లిపేటలోని ఓ ఇంట్లో అనధికారికంగా నిల్వ చేసిన రూ.లక్ష విలువ చేసే టపాసులను సీజ్ చేశామని చెప్పారు. రానున్న దీపావళికి అమ్మేందుకు ఫ్యాన్సీ వ్యాపారం చేస్తున్న వాకచర్ల సూర్యనారాయణ బాణసంచా కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేశాడన్నారు. బాణసంచా సామగ్రిని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు. పోలీస్ కానిస్టేబుళ్లు దుర్గా ప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణమాదిగ పాదయాత్రకు మద్దతుగా బైక్ ర్యాలీ

తుని: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకూ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం తుని నియోజకవర్గంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కోటనందూరు నుంచి తొండంగి మండలం ఒంటిమామిడి వరకూ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించినట్టు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముప్పిడి శ్యామ్‌కుమార్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ తెలిపారు. వచ్చే నెల 7న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలంతా తరలి రావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు డి.వెంకటరమణ, కొత్తపల్లి సంజీవరావు, కింతటి సత్తిబాబు, పెదపూడి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా యుగంధర్

గోకవరం: మండలంలోని ఇటికాయలపల్లి పంచాయతీ గోపాలపురానికి చెందిన న్యాయవాది పేదూరి యుగంధర్ బీజేపీ ఎస్సీ మోర్చా లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు అందినట్టు ఆయన తెలిపారు. ఎటువంటి కుల, మత, వర్గ బేధాలకు తావులేకుండా బీజేపీ అందరినీ సమానంగా చూస్తోందన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

రైతుల ఆందోళన

శంఖవరం: తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రహదారి నిర్మాణ పనులు చేపట్టడాన్ని నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వజ్రకూటం రైతులు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వజ్రకూటంలో పరిశ్రమ నిమిత్తం రహదారి నిర్మాణ పనులు చేట్టారన్నారు. ఈ నిర్మాణ పనుల్లో భాగంగా తమ పొలాలను ఆక్రమిస్తున్నారని రైతులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ కె.సుబ్రహ్మణ్యానికి వినతి పత్రం అందజేశారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం


పెద్దిపాలెంలో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- పెద్దిపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రత్తిపాడు రూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని పెద్దిపాలెంలో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. వైస్ ఎంపీపీ లొండ రత్నకుమారి, దేవ లక్ష్మణ్, ఏనుగు జాన్, విత్తనాల నాగేశ్వరరావు తదితరులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూరిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతిసుధాకర్, పార్టీ జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ రామిశెట్టి చినబాబు, పార్టీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, సొసైటీ చైర్మన్లు కొప్పన గంగారావు, గొంతిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రత్తిపాడు రూరల్: పెద్దిపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-2 భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. పలువురు అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీప్రకాష్ జట్టు

తుని: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక శ్రీప్రకాష్ జట్టు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి బుధవారం తెలిపారు. సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీ పోటీలు ఈ నెల 14 నుంచి 16 వరకూ హైదరాబాద్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగాయన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ నుంచి బాలుర విభాగంలో 54 జట్లు, బాలికల విభాగంలో 24 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. బాలుర ఫైనల్ మ్యాచ్‌లో విజయవాడ హిల్ స్కూల్ జట్టుపై శ్రీప్రకాష్ విద్యానికేతన్ జట్టు 28-47 పాయింట్లతో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 24 నుంచి 27 వరకూ హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో జరిగే సీబీఎస్ఈ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, అపర్ణ, లీలాదేవి, కోచ్ లక్ష్మణ్ అభినందించారు.


జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యానికేతన్ జట్టు

పారదర్శకంగా ఉపాధి హామీ పనులు

తుని రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పారదర్శకతే ప్రమాణికమని, ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా సమన్వయంతో పని చేయాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండలస్థాయి సోషల్ ఆడిట్ ప్రజావేదిక ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము అధ్యక్షతన నిర్వహించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ చిరంజీవి అప్పారావు గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నివేదికను వెల్లడించారు. 20122-23 సంవత్సరానికి సంబంధించి రూ.14.96 కోట్ల విలువైన 1208 పనులకు సోషల్ ఆడిట్ నిర్వహించారు. 14 పంచాయతీల్లో అదనపు చెల్లింపులు చేసినందుకు రూ.25,746 రికవరీ చేశారు. రికార్డుల నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఎఫ్ఏలకు రూ.మూడు వేలు జరిమాన విధించినట్టు పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. గ్రామాల్లో పని అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని, వందరోజుల పనిదినాలను గరిష్టంగా కూలీలతో చేయించాలని ఏపీఓ, ఈసీ, టీఏ, ఎఫ్ఏలను ఆదేశించారు. అంబుడ్స్‌మేన్ జ్యోతి, ఏపీడీ రమేష్, ఎంపీడీఓ పి.రవి కుమార్, ఏపీఓ పి.ఆదినారాయణ పాల్గొన్నారు.


సోషల్ ఆడిట్ నివేదికలను వివరిస్తున్న ఎస్ఆర్‌పీ అప్పారావు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రత్తిపాడు: కోర్టులో పిటీషన్లకు రూ.1 స్థానంలో రూ.20 స్టాంపు వేయాలని బార్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో బుధవారం న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొంగుశూరి మధుబాబు మాట్లాడుతూ కోర్టు పిటీషన్లకు రూ.20 స్టాంపు అతికించాలని బార్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కర్ణాటకలో వకల్తాకు అతికించే వెల్ఫేర్ స్టాంపు రూ.30 ఉండగా ఏపీలో రూ.100 పెంచారన్నారు. ప్రస్తుతం పిటీషన్‌కు వేసే స్టాంపు విలువ పెంచడం సరికాదన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి, గౌరవాధ్యక్షుడు కొల్లా వీర్రాజు, బార్ సభ్యులు రమణం వెంకటరావు, రాజాల చిట్టిబాబు, పోతుల జోగేష్, పలివెల నాగేంద్ర, కూసుమంచి సూర్యప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవిగా జగన్మాత


గోకవరంలో శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ


వీరభద్రునిగడ్డలో రూ.20 లక్షలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

గోకవరం: దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజు బుధవారం గోకవరం దేవీచౌక్ ఆలయంలో కనకదుర్గమ్మ శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారిని రూ.20 లక్షల నగదుతో మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రికి అమ్మవారి ఆలయం వద్ద భవానీ భక్తులు పడిపూజ నిర్వహించారు. వీరభద్రునిగడ్డలోని కనకదుర్గమ్మ మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు.

నేడు మహాచండీదేవి అలంకారం

శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం దేవీచౌక్ శ్రీకనకదుర్గమ్మ మహాచండీదేవి అలంకరణలో దర్శనమివ్వనున్నారు.

అన్నపూర్ణాదేవిగా నేరేళ్లమ్మ అమ్మవారు

తొండంగి: దసరా ఉత్సవాల్లో భాగంగా గోపాలపట్నంలోని నేరేళ్లమ్మ అమ్మవారు బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త యడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భారీగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మహాలక్ష్మీదేవిగా అమ్మవారు

గండేపల్లి: దేవీనవరాత్ర మహోత్సవాల్లో భాగంగా బుధవారం తాళ్లూరు మఠంలోని అమ్మవారు మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఘనంగా లలితా సహస్రనామ పారాయణ

అన్నవరం: స్థానిక కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. స్థానిక శ్రీలలితా మహిళా మండలి, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ పారాయణ చేశారు.

సహస్ర మోదక మహాగణపతి హవాన పూర్ణాహుతి

తుని రూరల్: మండలంలోని కుమ్మరిలోవ తపోవనం ఆశ్రమంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం సహస్ర మోదక మహాగణపతి హవాన పూర్ణాహుతి నిర్వహించారు. పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో వేద పండితులు, వేద విద్యార్థులు సహస్ర మోదక మహాగణపతి హవాన హోమం చేశారు. పట్టు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, పూలను సమర్పించి సరస్వతీ మహాస్వామి పూర్ణాహుతి నిర్వహించారు.

కిర్లంపూడి: దేవీ శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు బుధవారం రామచంద్రపురం, చిల్లంగి కనకదుర్గమ్మ, కిర్లంపూడి వనదుర్గమ్మ, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. జగపతినగరంలో వేంచేసిన అభయ దుర్గమ్మ అమ్మవారిని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గెద్దనాపల్లి వేణుగోపాల స్వామి దేవస్థానంలోని రాజ్యలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచారు.

అన్నదానం

ప్రత్తిపాడు రూరల్: దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని మండలంలోని ధర్మవరంలో వేంచేసిన సత్తెమ్మతల్లి ఆలయం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.